RNI-TELTEL/2017/72695

18 జనవరి 2023

# శుభ తెలంగాణ

బుధవారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :318

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## బహుజనుల రాజ్యం వస్తేనే బతుకులు బాగుపడుతయ్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రంలో దొరల పాలనకు చరమగీతం పాడాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బహుజనులకు రాజ్యాధికారం వస్తేనే బతుకులు బాగుపడుతాయని చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం తడగొండ నుంచి రెండో విడత రాజ్యాధికార యాత్ర ప్రారంభమైంది. అన్నీ గ్రామాల్లో కేవలం బహుజనుల జెండాలకు మాత్రమే కొందరు అభ్యంతరం చెప్తున్నారని ఆరోపించారు. బహుజనులు చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అందరూ తెలుసుకోవాలని.. యువత చదువుకొని రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు. బహుజనుల పిల్లలు కూడా విమానం ఎక్కి విదేశాల్లో చదువుకోవాలని ఆకాంక్షించారు.

## కౌంట్ డౌన్ 400

### లోక్‌సభ ఎన్నికలకు సిద్ధం కావాలి

### బీజేపీ నేతలకు మోడీ పొలిటికల్ ప్లాన్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** దేశ రాజధాని ఢిల్లీ వేదికగా జరుగుతున్న బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాలు మంగళవారం రాత్రి ముగిశాయి. రెండు రోజుల పాటు జరిగిన సమావేశాల్లో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశాల సందర్భంగా రానున్న లోక్‌సభ ఎన్నికలకు బీజేపీ కౌంట్‌డౌన్ మొదలుపెట్టింది. బీజేపీ పార్టీ నేతలకు, కార్యకర్తలకు ప్రధాని నరేంద్ర మోడీ కీలక సూచనలు చేశారు. కాగా మరో 400 రోజుల్లో లోక్‌సభ ఎన్నికల్లో ఎదుర్కొనేందుకు పార్టీ నాయకులంతా సిద్ధం కావాలని మోదీ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో తిరిగి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన పార్టీ శ్రేణులకు భరోసా నింపారు. అయితే, ఇందుకోసం పార్టీ నాయకులంతా ప్రజల్లోకి వెళ్లాలని కోరారు. అన్ని వర్గాల

వివరాలు 2లో..

## నేడే ఖమ్మంలో.. బీఆర్ఎస్ భేరి

### ఆవిర్భావ సభకు ఘనంగా ఏర్పాట్లు.. సీఎంలు కేసీఆర్,



- కేజ్రీవాల్, మాన్, పినరయి సహా జాతీయ నేతల హాజరు
- 100 ఎకరాల్లో సభ.. 5 లక్షల మంది వస్తారని అంచనా
- తొలుత యాదగిరిగుట్టకు నలుగురు ముఖ్యమంత్రులు
- యాదగిరీశుడి దర్శనం తర్వాత ఖమ్మానికి పయనం
- కలెక్టరేట్ ప్రారంభం.. కంటి వెలుగు-2కు శ్రీకారం
- సభకు వెయ్యిమంది వలంటీర్లు: మంత్రి హరీశ్‌రావు
- తోట చంద్రశేఖర్‌కు రూ.4వేల కోట్ల ప్రభుత్వ భూమి
- ఆ డబ్బుతోనే సభ ఏర్పాట్లు: ఎమ్మెల్యే రఘునందన్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భావ సభకు సర్వం సిద్ధమైంది! టీఆర్ఎస్ బీఆర్ఎసగా మారిన తర్వాత తొలి భారీ బహిరంగ సభ బుధవారం ఖమ్మంలో జరగనుంది. నలుగురు ముఖ్యమంత్రులు, పలువురు మాజీ ముఖ్యమంత్రులు, జాతీయ స్థాయి నేతలు సహా దాదాపు వెయ్యిమంది వీవీఐపీలు సభకు హాజరుకానున్నారు. జాతీయ స్థాయికి విస్తరించాలని సంకల్పం చెప్పుకొన్న నేపథ్యంలో సభ నిర్వహణను బీఆర్ఎస్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. వామపక్ష ఉద్యమాలకు, తెలంగాణసాయుధ పోరాటానికి గుమ్మంగా నిలిచిన ఖమ్మాన్ని ఇందుకు వేదికగా ఎంచుకుంది. బీఆర్ఎసతోపాటు ఆమ్ ఆద్మీ, వామపక్షాల ఐక్యత సభలో ప్రతిఫలించనుంది. సభకు ముఖ్యమంత్రి కేసీఆర్‌తోపాటు ఢిల్లీ, పంజాబ్, కేరళ ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్, భగవంత్ మాన్, పినరయి విజయన్ హాజరు కానున్నారు. అలాగే, యూపీ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్, సీపీఐ జాతీయ కార్యదర్శి రాజా తదితరులు రానున్నారు. సభకు 20 వేల మంది వీఐపీలు, వెయ్యి మంది వీవీఐపీలు, బీఆర్ఎసకు మద్దతు ఇస్తున్న ఇతర రాష్ట్రాల్లోని ప్రాంతీయ, జాతీయ పార్టీలు, సంఘాల నాయకులు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ జిల్లాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, హాజరవనున్నారు.

సభ వేదికను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. 140 అడుగుల పొడవు, 60 అడుగుల వెడల్పుతో 200 మంది అతిథులు కూర్చునేలా వేదిక ఏర్పాటు చేశారు. వాటర్, ఫైర్ ప్రూఫ్‌తో కూడిన ఫైబర్ కప్, జర్మనీ సాంకేతిక పరిజ్ఞానంతో దీనిని నిర్మించారు. వేదిక పక్కనే నేతలు సేదదీరేందుకు ప్రత్యేకంగా గదిని ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ ఆవిర్భావ లక్ష్యాలను, ఆశయాలను తెలుపుతూ రసమయి బాలకిషన్, సాయిచంద్ ఆధ్వర్యంలో కళా బృందాలు ప్రదర్శనలు ఇచ్చేందుకు ప్రత్యేక వేదిక నిర్మించారు. 24 భారీ

వివరాలు 2లో..

## ప్రధాని మోడీకి కృతజ్ఞతలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బీజేపీ జాతీయ అధ్యక్షులుగా తన పదవీకాలాన్ని పొడిగిస్తూ అధిష్ఠానం నిర్ణయం తీసుకోవడం పట్ల ప్రధానమంత్రి నరేంద్రమోడీకి, జాతీయ కార్యవర్గ సభ్యులకు

వివరాలు 2లో..

## వరుణ్ గాంధీ భావజాలంతో ఏకీభవించను



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బీజేపీ నేత వరుణ్ గాంధీ భావజాలంతో తన ఐడియాలజీ కుదరదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. భారత్ జోడో యాత్రలో భాగంగా హోషియార్‌పూర్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఆయన ఈ కామెంట్స్ చేశారు. వరుణ్ గాంధీ భావజాలంతో

వివరాలు 2లో..

## టీచర్లు బదిలీ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలె



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రంలో ఉపా ధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిం చా లని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధికారు లను ఆదేశించారు. టీచర్ల ప్రమోషన్లు, ట్రాన్స్ ఫర్ల ప్రక్రియను ఆమె సమీక్షించారు. జవాబు దారీత నంతో, లోపాలకు

వివరాలు 2లో..

## నేను ప్రజలు ఎన్నుకున్న సీఎంని.. నీవెవరు?

### ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ పై కేజ్రీవాల్ ఫైర్



- టీచర్ల బృందాన్ని ఫిన్లాండ్ కు పంపించాలనే నిర్ణయాన్ని అడ్డుకున్న ఎల్జీ
- తమ నిర్ణయాలను ఆపే అధికారం ఎల్జీకి లేదన్న కేజ్రీ
- ఈయన తనకు హెడ్ మాస్టర్ కాదని ఆగ్రహం

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఢిల్లీ లెఫ్టినెంట్ జనరల్ వీకే సక్సేనాపై ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మండిపడ్డారు. ఢిల్లీకి చెందిన కొందరు టీచర్లను ఫిన్లాండ్ టూర్ కి పంపించాలనే

వివరాలు 2లో..

## నేటి నుంచి కంటి వెలుగు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** అంధత్వరహిత తెలంగాణకోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటివెలుగు రెండో విడత బుధవారం ఖమ్మం వేదికగా ప్రారంభం కానున్నది. ఖమ్మం కలెక్టరేట్‌లో సీఎం కేసీఆర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ముఖ్య అతిథులుగా ఢిల్లీ, పంజాబ్, కేరళ సీఎంలు అరవింద్ కేజ్రీవాల్, భగవంత్‌మాన్, పినరాయి విజయన్, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డీ రాజా హాజరుకానున్నారు. ఇందుకోసం ఖమ్మం కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంటి వెలుగు క్యాంపును ఏర్పాటు చేశారు. తొలిరోజు మొత్తం 50 మందికి కంటి పరీక్షలు చేయనున్నారు. ఇందులో తొలి ఆరుగురికి కంటి పరీక్షల అనంతరం సీఎం కేసీఆర్, ఐదుగురు ముఖ్య అతిథులతో కలిసి కంటి అద్దాలు అందజేయనున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా కంటివెలుగు కార్యక్రమం లాంఛనంగా ప్రారంభం అవుతుంది. గురువారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు కొనసాగుతాయి. బుధవారం నుంచి నిర్దేశిత గ్రామాలు, పట్టణాల్లో క్యాంపులు ప్రారంభం అవుతాయి. అవసరమైన వారికి ఉచితంగా అద్దాలు, మందులు అందజేస్తారు. ఆపరేషన్ అవసరం ఉన్నవారికి శస్త్రచికిత్స రెఫర్ చేయిస్తారు.

**ప్రతి ఒక్కరి వివరాలు భద్రంగా**

కంటి పరీక్షలకు వచ్చేవారు ఆధార్

వివరాలు 2లో..

## నేడు యాదగిరిగుట్టకు సీఎంలు

### కేరళ, ఢిల్లీ, పంజాబ్ సీఎంలతో కలిసి కేసీఆర్ రాక

### రెండు హెలికాప్టర్లలో యాదగిరీశుడి చెంతకు

### పూజల అనంతరం ఖమ్మం సభకు పయనం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని సీఎం కేసీఆర్ బుధవారం దర్శించుకోనున్నారు. ఆయనతోపాటు కేరళ సీఎం పినరాయి విజయన్, ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ ఆలయానికి రానున్నారు. ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభకు ముందు నలుగురు సీఎంలు యాదగిరిగుట్టలో దర్శనం చేసుకోనున్నారు. ఉదయం 11 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి యాదగిరిగుట్టకు రెండు హెలికాప్టర్లలో బయల్దేరి 11:30 గంటలకు గుట్టకు చేరుకుంటారు. సీఎంలకు స్వాగతం పలికేందుకు ఆలయ అధికారులు, అర్చకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. హెలిప్యాడ్ వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనస్వాగతం పలుకుతారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో

వివరాలు 2లో..

## హిందూ సమాజాన్ని కించపరిచేలా కేటీఆర్ వ్యాఖ్యలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** యాదాద్రిపై మంత్రి కేటీఆర్ వ్యాఖ్య లు హిందూ సమాజాన్ని కించపరిచే విధం గా ఉన్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. కేటీఆర్ వ్యాఖ్య లను ముఖ్యమంత్రి కేసీఆర్ సమర్థిస్తారా.. ? లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రధానిని విమర్శిస్తారా..? అని మండిప డ్డారు. యాదాద్రి దేవాలయంపై పెట్టుబడి పెట్టామని కేటీఆర్ మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. యాదాద్రి దేవా లయానికి ప్రతిరోజు కోటి రూపాయల ఆదాయం వస్తుందని చెప్పేందుకు

వివరాలు 2లో..



## ముకరం ఝాకు నివాళు లర్పించిన సీఎం కేసీఆర్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** 8వ నిజాం ముకరం ఝా పార్థీవదేహానికి సీఎం కేసీఆర్ నివాళులర్పించారు. ఆయన భార్య, కుటుంబ సభ్యులను ఓదార్చారు. (బుధవారం) అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తామని వారితో సీఎం చెప్పారు. డీజీపీ అంజనీకుమార్ సైతం ముకరం ఝాకు నివాళులర్పించారు. టర్కీలో కన్నుమూసిన 8వ నిజాం ముకరం ఝా భౌతికకాయం హైదరాబాద్ చేరుకుంది. చార్టెడ్ ఫ్లైట్ లో రాజీవ్ గాంధీ ఎయిర్ పోర్టుకు చేరుకున్న భౌతికకాయాన్ని అక్కడి నుంచి నేరుగా చౌమహల్లా ప్యాలెస్ కు తరలించారు. బుధవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు

వివరాలు 2లో..

## అంత్యక్రియలకు ఆర్థికసాయం



**కూకట్ పల్లి, :** ఆల్విన్ కాలనీ 124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ కు చెందిన ఎం. రమేష్ (32) అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఈ విషయం తెలుసుకొని అతని కుటుంబానికి కాశీనాథ్ యాదవ్ రూ.5000 ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కులానికి చెందిన ఏ కుటుంబానికైనా సరే నేను సాయం చేయడానికి ముందుంటానని తెలిపారు. ఈ రోజు యాదవ కుటుంబానికి సంబంధించి సమస్య వచ్చిందని తెలుసుకొని వెంటనే సాయం చేయడానికి ముందుకు వచ్చానని కాశీనాథ్ తెలిపారు. భవిష్యత్ లో యాదవ కులస్థులకు ఎవరికి ఏ ఇబ్బంది ఉన్న నా వంతు సహాయం తప్పక ఉంటుందని అన్నారు.

## వరుణ్ గాంధీ భావజాలంతో ఏకీభవించను

- మొదటి పేజి తరువాయి
ఏకీభవించలేనన్న రాహుల్.. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యాలయానికి వెళ్లడం కన్నా తన తల నరుక్కోవడం ఇష్టపడతానని అన్నారు. తన కుటుంబానికి ఒక ఐడియాలజీ ఉందని, కానీ వరుణ్ గాంధీ మరో సిద్ధాంతాన్ని స్వీకరించారని రాహుల్ చెప్పారు. అయితే వరుణ్ ఐడియాలజీని తాను ఎప్పటికీ స్వీకరించలేనని స్పష్టం చేశారు.

వరుణ్ గాంధీని ప్రేమతో కలుసుకొని, కౌగిలించుకోగలనన్న రాహుల్ అన్నారు. అయితే ఆయన సిద్ధాంతానికి మాత్రం ఎప్పటికీ మద్దతు ఇవ్వలేనని స్పష్టం చేశారు. భారత్ జోడో యాత్రలో వరుణ్ గాంధీ భాగస్వాములవుతున్నారన్న ఊహాగానాలు వినిపిస్తున్న నేపథ్యంలో రాహుల్ ఈ కామెంట్స్ చేశారు. ప్రస్తుతం వరుణ్ గాంధీ, ఆయన తల్లి మేనకగాంధీ బీజేపీలో ఉన్నారు.

## ప్రధాని మోడీకి కృతజ్ఞతలు

- మొదటి పేజి తరువాయి
జేపీ నడ్డా కృతజ్ఞతలు తెలిపారు. మోడీ నాయకత్వంలో కలిసి లోక్‌సభ ఎన్నికల్లో మూడింట రెండు వంతుల మెజారిటీతో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ట్వీట్ చేశారు. పేదల సంక్షేమమే తమ సంకల్పం అంటూ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

బీజేపీ జాతీయ అధ్యక్షులుగా జేపీ నడ్డా పదవీకాలన్ని పొడిగిస్తూ ఇవాళ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. లోక్ సభ ఎన్నికల వరకు నడ్డా పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతారని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. నడ్డా అధ్యక్షతనే 2024 ఎన్నికల్లో పోటీకి వెళ్తామని స్పష్టం చేశారు. ఈ నెల 20న నడ్డా పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో ఈ నిర్ణయం తీసుకున్నారు. పార్టీ నిర్ణయం మేరకు నడ్డా 2024 జూన్ వరకు బీజేపీ జాతీయ అధ్యక్షులుగా కొనసాగనున్నారు.

## నేడు యాదగిరిగుట్టకు సీఎంలు

- మొదటి పేజి తరువాయి
గుట్టపైకి వెళ్తారు. గుట్టపై అర్చకులు పూర్ణకుంభం అందించి స్వాగతం పలుకుతారు. నలుగురు సీఎంలు స్వయంభూ లక్ష్మీ నారసింహుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ముఖ్యమంత్రులకు అర్చకులు వేదమంత్రోచ్చారణలతో ఆశీర్వచనం చేస్తారు. ముఖ్యమంత్రుల పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గుట్టలో 1600 మంది పోలీసు బలగాలను మోహరించారు. అనంతరం 12:30 గంటలకు గుట్ట నుంచి హెలికాప్టర్‌లో ఖమ్మం బహిరంగ సభకు వెళ్తారు. సీఎంల టూర్ నేపథ్యంలో.. భద్రతా కారణాల దృష్ట్యా బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు భక్తులకు దర్శనం, ఆర్జిత సేవలకు అనుమతి లేదని ఆలయ ఈవో తెలిపారు.

## టీచర్లు బదిలీ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలె

- మొదటి పేజి తరువాయి
తావులేకుండా పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సబిత చెప్పారు. వెబ్ కౌన్సిలింగ్ సాఫ్ట్‌వేర్‌లో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని సబితాఇంద్రారెడ్డి అన్నారు. పదోన్నతులు, బదిలీల్లో ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా చూసుకోవాలని ఈ ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని ఆదేశించారు.

## తెలంగాణలో మరో అతిపెద్ద ప్రాజక్ట్.. లిథియం బ్యాటరీల తయారీ కేంద్రం రాక

మల్టీ గిగా వాట్ లిథియం క్యాథోడ్ మెటీరియల్ తయారీ కేంద్రం తెలంగాణలో ఏర్పాటుకానుంది. బ్యాటరీల తయారీలో అంతర్జాతీయంగా ఎంతో పేరున్న అలాక్స్ అడ్వాన్స్ మెటీరియల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ కేంద్రాన్ని నెలకొల్పుతుంది. లిథియం ఐరన్ ఫాస్పేట్ యాక్టివ్ బ్యాటరీలు ఈ తయారీ కేంద్రంలో ఉత్పత్తి అవుతాయి. దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో మంత్రి కే.తారకరామారావు సమక్షంలో అలాక్స్ ప్రతినిధులు తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో తొలుత 210 కోట్ల రూపాయల పెట్టుబడితో మూడు గిగా వాట్ల సామర్థ్యంతో లిథియం ఐరన్ ఫాస్పేట్ బ్యాటరీలను ఉత్పత్తి చేస్తామని అలాక్స్ తెలిపింది. ఈ సామర్థ్యాన్ని భవిష్యత్తులో పది గిగావాట్లకు పెంచుతామంది. 2030 సంవత్సరం నాటికి మొత్తంగా 750 కోట్ల రూపాయలను ఈ కేంద్రం పై పెట్టుబడిగా పెడతామంది. ప్రతిపాదిత తయారీ కేంద్రంతో సుమారు 600 మంది అత్యుత్తమ నైపుణ్యం కలిగిన నిపుణులకు ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయని అలాక్స్ తెలిపింది. తెలంగాణలో తయారీ ప్లాంట్ ను ఏర్పాటు చేసేందుకు అలాక్స్ సంస్థ ముందుకు రావడం పట్ల మంత్రి కే తారక రామారావు హర్షం వ్యక్తం చేశారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు రాష్ట్రంలో తయారీ ఈకో సిస్టం ను పెంచేందుకు తమ ప్రభుత్వం పనిచేస్తోందని కేటీఆర్ తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాల తయారీ –అడ్వాన్స్ కెమిస్ట్రీ సెల్ మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో తెలంగాణ కీలకంగా మారుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. 2020 సంవత్సరంలోనే తెలంగాణ రాష్ట్రం ఎలక్ట్రిక్ వెహికల్, ఈ ఎస్ ఎస్ పాలసీని తీసుకొచ్చిందన్న కేటీఆర్, ఇలాంటి ప్రత్యేక పాలసీని దేశంలో తొలిసారిగా తీసుకొచ్చిన ప్రభుత్వం తమదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు నిర్ణయం తీసుకోవడానికి ప్రధాన కారణం రాష్ట్రంలో ఉన్న పెట్టుబడుల అనుకూల వాతావరణమేనని అలాక్స్ మేనేజింగ్ డైరెక్టర్ మౌర్య సుంకవల్లి స్పష్టం చేశారు. ఎలక్ట్రిక్ వాహన రంగంతో పాటు ఎనర్జీ స్టోరేజ్ సిస్టంలో కీలకంగా మారేందుకు తమ సంస్థ ప్రయత్నిస్తోందన్నారు. ముఖ్యంగా యాక్టీవ్ క్యాథోడ్ మెటీరియల్స్ ను సరఫరా చేయడం ద్వారా తమ కంపెనీ కార్యకలాపాలను పెద్ద ఎత్తున విస్తరిస్తామని మౌర్య సుంకవల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ,పరిశ్రమల ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్,

# నేడే ఖమ్మంలో.. బీఆర్ఎస్ భేరి

- మొదటి పేజి తరువాయి
ఎల్ఈడీ స్క్రీన్లనుబీ సభకు వచ్చే వారి కోసం ఎనిమిది లక్షల మంచినీటి బాటిళ్లు, వంద మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేశారు.

**భారీగా జన సమీకరణ**

జాతీయ స్థాయిలో బీజేపీ, కాంగ్రెస్సేతర పక్షాలను ఏకం చేసే దిశగా జరుగుతున్న ఈ సభ ద్వారా బీఆర్ఎస్ సారథ్యంలో సరికొత్త కూటమికి బీజంపడే అవకాశం కనిపిస్తోంది. తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర సాధన తర్వాత సాధించిన ప్రగతి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతోపాటు దేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, బీజేపీ, కాంగ్రెస్సేతర పక్షాల ఐక్యత అవసరాన్ని కేసీఆర్ వివరించనున్నారు. ఈ నేపథ్యంలోనే, ఖమ్మం సభకు భారీగా జన సమీకరణ చేస్తున్నారు. సభకు 5 లక్షల మంది వస్తారన్న అంచనాతో ఖమ్మం సమీపంలోని రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం వద్ద వంద ఎకరాల్లో విస్తృత ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి 3 లక్షల మంది, మహబూబాబాద్, ఉమ్మడి నల్లగొండ జిల్లాల నుంచి 2 లక్షల మంది వస్తారని అంచనా.

**అంతా గులాబీమయం**

ఖమ్మంతో పాటు రహదారులన్నీ గులాబీమయమయ్యాయి. నగరానికి నాలుగు వైపులా ప్రధాన రహదారుల్లో స్వాగత ద్వారాలు, గుండ్రని హోర్డింగులు, స్వాగత బ్యానర్లు, బీఆర్ఎస్ జెండాలు, తోరణాలు, నేతల కటౌట్లు ఏర్పాటు చేశారు. సభ నిర్వహణ ఇన్‌చార్జ్‌గా ఉన్న మంత్రి హరీశ్ రావు వారం రోజులుగా జిల్లాలోనే మకాం వేశారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపీ, లోక్‌సభాపక్ష నేత నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తదితరులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇక, సభకు వచ్చే వారి వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జిల్లాల వారీగా పార్కింగ్ స్థలాలను కేటాయించారు. వాహనాలకు క్యూఆర్ కోడ్‌ను ఇస్తారు. దానిని స్కాన్ చేస్తే వారు వెళ్లాల్సిన పార్కింగ్ ప్రదేశాన్ని గూగుల్ మ్యాప్‌లో సూచిస్తుంది. దాదాపు ఐదు వేల మంది పోలీసు సిబ్బంది బందోబస్తులో పాల్గొంటున్నారు. ఇద్దరు డీఐజీల పర్యవేక్షణలో ఆరుగురు ఐపీఎసల నేతృత్వంలో పది మంది అదనపు ఎస్పీలు, 39 మంది ఏసీపీలు, 139 మంది సీఐలుబీ 409 మంది ఎస్సైలు, 530 మంది ఏఎసఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, 1772 మంది కానిస్టేబుళ్లు, 169 మంది మహిళా కానిస్టేబుళ్లు, 1005 మంది హోంగార్డులు, 120 స్పెషల్ పార్టీలు బందోబస్తులో పాలుపంచుకుంటున్నాయి.

**బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు**

బీఆర్ఎస్ సభకు కేసీఆర్‌తోపాటు పలువురు ముఖ్యమంత్రులు హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పలువురు బీజేపీ నాయకులను మంగళవారం రాత్రి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పాత సీపీ కార్యాలయానికి తరలించారు.

**యాదాద్రికి నలుగురు సీఎంలు**

యాదగిరిగుట్ట లక్ష్మీ నృసింహుడిని బుధవారం నలుగురు ముఖ్యమంత్రులు దర్శించుకోనున్నారు. ఖమ్మంలో బీఆర్ఎస్ సభకు వెళ్లడానికి ముందు సీఎం కేసీఆర్, ఢిల్లీ, పంజాబ్, కేరళ ముఖ్యమంత్రులు కేజ్రీవాల్, భగవంత్ మాన్, పినరయి విజయన్ యాదగిరీశుడిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటలకు ప్రగతి భవన్ నుంచి రెండు హెలికాప్టర్లలో ముఖ్యమంత్రులు, పలువురు నేతలు బయలుదేరి 11.30 గంటలకు యాదగిరిగుట్ట చేరుకోనున్నారు. స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు హెలికాప్టర్లలో ఖమ్మం బయలుదేరతారు. మధ్యాహ్నం 1:10 గంటలకు ఖమ్మం కలెక్టరేట్‌కు చేరుకుని, కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించి.. మెడికల్ కళాశాల భవనాల శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తారు. ఆ తర్వాత కంటి వెలుగు రెండో విడత కార్యక్రమానికి శ్రీకారం చుడతారు. భోజనం చేసిన తర్వాత 3.30 గంటలకు సభలో పాల్గొంటారు. బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు భక్తులకు ఉభయ దర్శనాలు, ఆర్జిత సేవలను నిలిపివేసినట్టు దేవస్థాన ఈవో ఎన్.గీత తెలిపారు. కాగా, కేజ్రీవాల్, భగవంత్ మాన్ మంగళవారమే ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు చేరుకున్నారు. అలాగే, ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న కేరళ సీఎం పినరయి విజయన్‌కు మంగళవారం రాత్రి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి స్వాగతం పలికారు.

# నేటి నుంచి కంటి వెలుగు

- మొదటి పేజి తరువాయి
కార్డు తప్పనిసరిగా తీసుకొని రావాలి. అక్కడ సిబ్బంది వారి పేరు, ఫోన్ నంబర్, ఆధార్, చిరునామాలాంటి సమగ్ర వివరాలను సేకరిస్తారు. శిబిరంలో మొత్తం ఆరు దశల్లో పరీక్ష జరుగుతుంది. ప్రక్రియ మొత్తం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా నిర్వహిస్తారు. బాధితుల వివరాలన్నీ ప్రభుత్వం వద్ద ఉంటాయి. ఈ డేటా ఆధారంగా భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టడంతోపాటు ప్రజల కంటి ఆరోగ్యంపై పర్యవేక్షణకు అవకాశం కలుగుతుంది.

**ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ నేరుగా ఏఎన్ఎంకు**

శిబిరంలో దృష్టిలోపాలు గుర్తించినవారికి అక్కడికక్కడే రీడింగ్ గ్లాసులు అందజేస్తారు. ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ అవసరం ఉన్నవారికి కాస్త ఆలస్యంగా అందుతాయి. వైద్యుడి ప్రిస్క్రిప్షన్‌ను ఆన్‌లైన్‌లో అద్దాల తయారీ కంపెనీకి పంపుతారు. లబ్ధిదారుడి పేరు, చిరునామా, ఏ ప్రాంతంలో శిబిరం నిర్వహించారు? ఏ సబ్ సెంటర్/ ఏ ఏఎన్ఎం పరిధిలోకి వస్తుంది? లాంటి వివరాల ఆధారంగా ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ నేరుగా సంబంధిత ఏఎన్ఎంకు చేరుతాయి. అనంతరం వారు లబ్ధిదారుడికి అందజేస్తారు.

**మొదటి విడతను మించి**

మొదటి విడత కంటి వెలుగును మించి రెండో విడత నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి విడత కంటి వెలుగు సుమారు 8 నెలలపాటు కొనసాగింది. ఈ సారి దానిని అధిగమించేలా 100 పనిరోజుల్లో రెండో విడతను పూర్తి చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో కార్యాచరణ రూపొందించి, అమలు చేస్తున్నారు. ఇందుకోసం వైద్య పరీక్ష బృందాల సంఖ్యను దాదాపు రెట్టింపు చేశారు. గతంలో 827 బృందాలు పనిచేయగా, ఈసారి ఏకంగా ఆ సంఖ్యను 1500కు పెంచారు. అదనపు సిబ్బందిని నియమించారు. అదనంగా 850 ఏఆర్ మెషీన్లను కొనుగోలు చేశారు. మొత్తంగా ఈ విడత కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ.200 కోట్లు మంజూరు చేసింది.

**సకల వసతులతో 16,533 క్యాంపులు**

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 12,763 గ్రామాలు, పట్టణాల్లోని 3,788 ప్రాంతాల్లో (వార్డులు) కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తారు. మొత్తంగా 16,533 ప్రాంతాల్లో క్యాంపులు ఏర్పాటు చేయనున్నారు. శిబిరం ప్రారంభం అయ్యేముందు ఆ ప్రాంతంలో విస్తృతంగా అవగాహన కల్పిస్తారు. ప్రతి ఇంటికీ ఆహ్వాన పత్రికను అందజేస్తున్నారు. మరోవైపు కంటి పరీక్షల కోసం ప్రభుత్వం ఇప్పటికే 1500 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది.

# హిందూ సమాజాన్ని కించపరిచేలా కేటీఆర్ వ్యాఖ్యలు

- మొదటి పేజి తరువాయి
కేటీఆర్ కు మాటలు ఎలా వచ్చాయని ప్రశ్నిం చారు. దేవాలయాల అభివృద్ధిపై డబ్బులు ఖర్చుపెట్టి.. హుండీ డబ్బులను వ్యాపారపరంగా కేటీఆర్ ఆలోచిస్తున్నారని మండిపడ్డారు. దేవాలయాలను కేసీఆర్ ప్రభుత్వం ఏ విధంగా వాడుకుంటుందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఇతర మతాల గురించి మాట్లాడే దమ్ము కేటీఆర్ కు ఉందా..? అని ప్రశ్నించారు.

యాదాద్రి పక్కనున్న భూములన్నింటినీ కబ్జా చేశారని బండి సంజయ్ ఆరోపించారు. భూముల రేట్లను పెంచుకునేందుకే యాదాద్రిని అభివృద్ధి చేశారని చెప్పారు. నయీం ఆస్తులు, డైరీ ఏమైందో ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. నయీంపై వేసిన సిట్ విచారణ ఎంతవరకూ వచ్చిందని ప్రశ్నించారు. నయీం ఆస్తులను కేసీఆర్ కుటుంబం దోచుకుందని ఆరోపించారు. నయీం కబ్జా చేసిన స్థలాలను ఇప్పుడు కేసీఆర్ కబ్జా చేశారని వ్యాఖ్యానించారు. అయ్యప్ప స్వామిని తిట్టిన వారి గురించి స్పందించరని, దీనిపై హిందూ సమాజం ఆలోచించాలని కోరారు. దేవాలయాలను హిందువులు పవిత్రంగా భావిస్తారని, వాటిని వ్యాపార కేంద్రాలుగా మార్చేలా కేసీఆర్ కుటుంబం చేస్తోందన్నారు. హిందువులను రాచి రంపాన పెట్టిన నిజాం మనవడు 8వ నిజాం ముకరం ఝాకు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు చేస్తారా..? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు డీఎన్ఏ టెస్ట్ చేయించాలన్నారు. ముఖ్యమంత్రి డ్రామాలు చేస్తున్నారని, నటనలో జీవిస్తున్నారంటూ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నేను ప్రజలు ఎన్నుకున్న సీఎంని.. నీవెవరు?

- మొదటి పేజి తరువాయి
ఢిల్లీ ప్రభుత్వ (ఆప్ ప్రభుత్వం) నిర్ణయాన్ని సక్సేనా అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయనపై కేజ్రీ మండిపడ్డారు. తమ నిర్ణయాన్ని అడ్డుకోవడానికి లెఫ్టినెంట్ గవర్నర్ ఎవరని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. మన నెత్తిమీద కూర్చున్న ఈ లెఫ్టినెంట్ గవర్నర్ ఎవరని కేజ్రీ ప్రశ్నించారు. మన పిల్లలు ఏం చదవాలి, ఎలా చదవాలి? అని చెప్పడానికి ఈయన ఎవరని కేజ్రీ మండిపడ్డారు. మన పిల్లలు చదువుకోకూడదనేది వీరి ఆలోచన అని విమర్శించారు. తమను, తమ నిర్ణయాలను ఆపే అధికారం ఎల్జీకి లేదని అన్నారు. జీవితంలో ఏదీ కూడా శాశ్వతం కాదని, రేపొద్దున కేంద్రంలో తాము ఉండొొచ్చని చెప్పారు. అప్పుడు ఇదే లెఫ్టినెంట్ గవర్నర్ తమతో ఉండొచ్చేమోనని అన్నారు. తన హోం వర్క్ ని తమ టీచర్లు ఎప్పుడూ చెక్ చేయలేదని... కానీ ఈ లెఫ్టినెంట్ గవర్నర్ మాత్రం తన హోంవర్క్ లోని స్పెల్లింగులు, హ్యాండ్ రైటింగ్ అన్నీ చెక్ చేయడమే పనిగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ఈయన తనకు హెడ్ మాస్టర్ కాదని ఎద్దేవా చేశారు.

తనను ప్రజలు ఎన్నుకున్నారని, ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి తానని కేజ్రీవాల్ చెప్పారు. మీరు ఎవరని ఎల్జీని ప్రశ్నించారు. తనను రాష్ట్రపతి ఎన్నుకున్నారని లెఫ్టినెంట్ గవర్నర్ చెపుతున్నారని.. బ్రిటిష్ కాలంలో వైస్రాయ్ ని ఎన్నుకున్నట్టా? అని ఎద్దేవా చేశారు. ఎల్జీకి పాలించడం చేతకాదని విమర్శించారు. బ్లడీ ఇండియన్స్ మీకు పాలించడం చేతకాదని బ్రిటిష్ వైస్రాయ్ లు అనేవారని . . ఇప్పుడు బ్లడీ ఢిల్లీ వాలాస్ మీకు పాలించడం చేతకాదని ఎల్జీ అంటున్నాడని దుయ్యబట్టారు. ఢిల్లీ పోలీస్, ల్యాండ్, పబ్లిక్ ఆర్డర్ లపై ఎల్జీకి ఎలాంటి అధికారం లేదని సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేసిందని చెప్పారు.

# కౌంటౌ డౌన్ 400

- మొదటి పేజి తరువాయి
ప్రజలను ఖచ్చితంగా కలుసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాలను, కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ప్రధాని మోడీ పార్టీ నాయకులను కోరారు. ఎన్నికలు కేవలం 400 రోజుల్లోనే ఉన్న నేపథ్యంలో మిషన్ మోడ్‌లో పని చేయాలని కోరారు. తెలంగాణ, పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాలలో బీజేపీ మరింత బలోపేతమైన విషయాన్ని ప్రస్తావించారు. తెలంగాణలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆ పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ చేస్తున్న ప్రజాసంగ్రామ యాత్రను పార్టీ శ్రేణులకు వివరించారు. ఈ యాత్రను అడ్డుకునేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నించినప్పటికీ వాటిని ఎదుర్కొని ముందుకు వెళ్తున్న బండి సంజయ్‌ను ప్రధాని మోదీ స్వయంగా అభినందించారు. సమావేశాల చివరి రోజున బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పదవీ కాలాన్ని పొడిగిస్తూ పార్టీ జాతీయ కార్యవర్గం నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది జూన్ వరకు ఈ పదవీ కాలం పొడిగించినట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెల్లడించారు. మొత్తానికి రెండు రోజులపాటు జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశాలు పార్టీ ప్రతినిధుల్లో ఫుల్ జోష్ నింపాయి. ఈ సమావేశాలకు దాదాపు 350 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమావేశాల్లో సామాజిక, ఆర్థిక, విదేశాంగ అంశాలపై పలు తీర్మానాలను ఆమోదించారు.

## ముకరం ఝాకు నివాళులర్పించిన సీఎం కేసీఆర్

- మొదటి పేజి తరువాయి
ప్రజల సందర్శనార్థం చౌమహల్లా ప్యాలెస్ లోకి జనాన్ని అనుమతించనున్నారు. సాయంత్రం 4 గంటలకు భౌతికకాయాన్ని చౌమహల్లా ప్యాలెస్ నుంచి మక్కా మసీదుకు తీసుకెళ్లనున్నారు. అక్కడ ప్రార్థనలు నిర్వహించిన అనంతరం సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## కెటిఆర్ కి అరుదైన గౌరవం - సోషల్ మీడియా ప్రభావశీలుర జాబితాలో చోటు..

హైదరాబాద్ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అరుదైన ఘనత సాధించారు. ప్రపంచంలోనే టాప్ సోషల్ మీడియా ప్రభావశీలుర లిస్ట్‌లో చోటు దక్కించుకున్నారు. వరల్డ్ టాప్ 30 ఇన్‌ఫ్లూయన్సర్స్ లిస్ట్‌లో మన దేశం నుంచి ఇద్దరు యువ నేతలకు మాత్రమే చోటు దక్కడం విశేషం. అందులో ఒకరు మంత్రి కేటీఆర్ కాగా, మరొకరు ఎంపీ రాఘవ్ చద్దా. అయితే ఈ లిస్టులో ఎంపీ కంటే మంత్రి కేటీఆరే ముందు వరుసలో నిలబడి సత్తా చాటారు. అటు అఫిషియల్, ఇటు పర్సనల్ అకౌంట్ రెండింటిలోనూ మంత్రి కేటీఆర్ అగ్రస్థానంలో నిలిచారు. ఈ లిస్ట్‌లో కేటీఆర్ 12వ స్థానాన్ని దక్కించుకోగా.. రాఘవ్ చద్దా 23వ స్థానంలో నిలిచారు. కాగా, ఈ లిస్టులో తెలంగాణ ఐటీ శాఖకు చెందిన అఫిషియల్ ట్విట్టర్ అకౌంట్ 22వ స్థానాన్ని దక్కించుకుంది. టాప్ సోషల్ మీడియా ఇన్ ఫ్లూయన్సర్స్ లిస్టులో మంత్రి కేటీఆర్‌కు చోటు దక్కడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. మంత్రి కేటీఆర్‌పై ప్రపంచవ్యాప్తంగా ప్రశంసల వర్షం కురుస్తోంది

# మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ ఫిల్టర్,ఎయిర్ కూలర్ బహూకరణ




**అడ్డగుదూర్ మండల** :అడ్డగూడూరు మండల పోలీస్ స్టేషన్లో మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసవి కాలం దృష్ట్యా పోలీసు సిబ్బంది మరియు ప్రజల అవసరాలు తీర్చాలనే ఉద్దేశ్యంతో మన ఫౌండేషన్ అధ్యక్షుడు నిమ్మల మహేష్ గౌడ్, కోటమర్తి గ్రామం మరియు మన ఫౌండేషన్ సభ్యులు అడ్డగూడూర్ పోలీసు స్టేషన్ కి వాటర్ ఫిల్టర్,ఎయిర్ కూలర్ బహూకరణ చేయనైనది, అధ్యక్షులు నిమ్మల మహేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం సేవ చేసే పోలీసు వారికి మనందరం కృతజ్ఞతలతో ఉండాలని,మానవసేవే మాధవసేవ అన్న ఉద్దేశంతో వాటర్ ఫిల్టర్,ఎయిర్ కూలర్ ని ఇవ్వడం జరిగిందని భవిష్యత్తులో కూడా ఇలాగే ఇంకేన్నో కార్యక్రమాలు మన ఫౌండేషన్ అధ్వర్యంలో చేస్తామని తెలపడం జరిగింది.

# క్రీడాకారులకు ఆర్థిక సహాయం చేసిన మందుల సమేల్



**అడ్డగుదూర్ మండల** :అడ్డగూడూరు మండల పరిధిలోని మానాయికుంట గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా చేగువేరా సేవా యూత్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డీ క్రీడోత్సవాలలో మాజీ గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామెల్ పాల్గొని.

మాట్లాడుతూ మానాయికుంట గ్రామానికి చెందిన యువత చదువుతోపాటు క్రీడారంగంలో పాటు సేవా భావాలు అలవర్చుకోవాలని అన్ని రంగాల్లో యువత ముందు ఉండాలని వారు అన్నారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో కడారి అనిల్,కొమ్మనబోయిన మధు, కొమ్ము లింగుస్వామి కొమ్మనబోయిన మహేష్ క్రీడాకారులు,గ్రామస్తులు చేగువేరా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో జాతీయ స్థాయి పోటీల్లో గోల్డ్ మెడల్ .



**మహబూబాబాద్** :మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలోని ఎస్సి కాలనీ చెందిన గొడిశాల.అంకిత తైక్వాండో జాతీయ స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరచి గోల్డ్ మెడల్ సాధించారు.ప్రత్యేక నైపుణ్యం, శిక్షణ, పట్టుదల, తో ప్రత్యర్థిని మట్టికరిపించి పుట్టిన గడ్డకు గొప్పపేరు ను తీసుకువచ్చిన అంకితను పలువురు అభినందనలు తెలియజేశారు. నా గెలుపుకు కారణమైన నా కోచ్, మరియు నా వెంటే ఉండి సహాయ సహకారాలు అందించిన నా తల్లిదండ్రులకు నేను ఎంతో రుణపడి ఉన్నానని అంకిత సంతోషాన్ని వెల్లడించారు. గూడూరు మండల ఎస్సీ కాలనీ వాసులు గోడిశాల.అంకిత కు శుభాకాంక్షలు తెలియజేస్తూ క్రీడల్లోనూ, చదువుల్లోనూ, నైపుణ్యం ఉన్న యువతీ అని ప్రశంసలతో ముంచేసారు. ఇంకా భవిష్యత్తులో ఆమె ముందుకు సాగాలని గొప్ప స్థాయిలో అంకిత ఉండాలని కాలనీవాసులు ఆకాంక్షించారు .

# డెకరేషన్ అండ్ లైటింగ్ సౌండ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**తొర్రూర్ డివిజన్** : డెకరేషన్ అండ్ లైటింగ్ సౌండ్ సంఘం నూతన కమిటీని మంగళవారం స్థానిక హరిహర క్షేత్రంలో సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షులు మిట్టకోల లక్ష్మణ్, గౌరవ సలహాదారుడు వనపర్తి సమ్మయ్య ల ఆధ్వర్యంలో నూతన కమిటీ అధ్యక్షులుగా జలగం శంకర్, ప్రధాన కార్యదర్శిగా ఎండి నదీమ్ పాషా, కోశాధికారిగా ఎం ఉమేష్, ఉపాధ్యక్షులుగా డీ కామేష్, సహాయ కార్యదర్శిగా ఏ రమేష్ లు ఎన్నికైనారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# 29న రెడ్డి సంక్షేమ సంఘ ఎన్నిక

రెడ్డి సంక్షేమ సంఘం, వరంగల్ లో ప్రతి సంవత్సరం లాగే ఖాళీ అవుతున్న 1/3 వంతు మేనేజింగ్ కమిటీ సభ్యుల ఖాళీలు నింపడం కోసం తేది 13-1-2023 రోజున ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. దీని ప్రకారం తేది ఈ నెల 20,21 తేదీలలో సాయంత్రం 4.00 నుండి 6.00 గంటల వరకు నామినేషన్ లు స్వీకరించబడుతావి. 22న స్క్రుటిని, 23న ఉపసంహారణలు, తరువాత ఈ నెల 29న ఉదయం 9.00 గం. నుండి మధ్యాహ్నం 1.00గం వరకు పోలింగ్ జరుగుతుంది. కౌంటింగ్ తరువాత ఫలితాలు ప్రకటించడం తో పాటు ఎన్నికైన సభ్యులు ప్రమాణ స్వీకారం చేయడం జరుగుతుందని, కావున రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులందరు పాల్గొన గలరని సంఘం అధ్యక్షులు మాదిరెడ్డి రవీందర్ రెడ్డి, కార్యదర్శి మేరుగు హనుమా రెడ్డి, ఎలక్షన్ అధికారి పి. జయధీర్ రెడ్డి తెలియజేసారు.


# మొదటి విడత కంటి వెలుగు కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు....

- 100 రోజుల పాటు ఈ కేంద్రాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయి జిహెచ్ఎంసి, ఆరోగ్యశాఖ అధికారులు..
- 19/1/24 నుండి కంటి వెలుగు కేంద్రాలు పని దినాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పనిచేస్తాయి.




**(కాప్రా/శుభ తెలంగాణ/జనవరి 17)** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమవుతున్న నేపథ్యంలో హైదరాబాదులోని కాప్రా సర్కిల్ పరిధిలోని గాంధీ నగర్ వార్డ్1 కాప్రా, భవానీ నగర్ వార్డ్ 2, కమల నగర్ వార్డ్2, ఈసీ నగర్ చర్లపల్లి వార్డ్3, వార్డ్ ఆఫీసు 4వ వార్డ్ హౌజింగ్ బోర్డ్, గౌడ సంగం కమ్యూనిటీ హాల్ 5వ వార్డ్ మల్లాపూర్, భవానీ నగర్ 6 వ వార్డ్ నాచారం కమ్యూనిటీ హాల్ ల మొదటి విడత కంటి వెలుగు కేంద్రాలను జిహెచ్ఎంసి మరియు ఆరోగ్యశాఖ సంయుక్తంగా ఏర్పాటు చేయడం జరిగింది.100 రోజుల పాటు ఈ కేంద్రాలు పనిచేస్తాయని.ఇట్టి అవకాశాన్ని ప్రజలు వినియోగించుకొని 19/1/24 నుండి కంటి వెలుగు కేంద్రాలు పని దినాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అందుబాటులో ఉంటాయని.కంటి పరీక్షలు చేయించుకోవలిసినదిగా, మరియు కంటి అద్దాలు పొందవలిసినదిగా ప్రజలను కోరిన డిప్యూటీ కమిషనర్ శంకర్, కాప్రా జిహెచ్ఎంసి. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, సిబ్బంది, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.


# బి అర్ ఎస్ ప్రధమ భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి మల్లారెడ్డి.....



**భద్రాచలం/శుభ తెలంగాణ/జనవరి17)**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి భద్రాచలం లోని శ్రీ సీతారామ ఆలయాని దర్శిచికొని బి.ఆర్.ఎస్ పార్టీ దేశ రాజకీయాల్లో ఎప్పుడు ముందంజలో ఉండాలని భగవంతుని ప్రార్థించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య,బి.ఆర్.ఎస్. అధ్యక్షులు భాషబోణి కొండల్ ముదిరాజ్,12వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్,కార్పొరేటర్స్,కో-ఆప్షన్ మెంబెర్స్ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా బీజేపీ జెండా ఆవిష్కరణ.





**మహబూబాబాద్ :** గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోనీ వడ్డెర గూడెం లో భారతీయ జనతా పార్టీ గద్దె ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు జాటోతు హుస్సేన్ నాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. వివిధ పార్టీలకు చెందిన వారిని బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెల్పూరి వెంకన్న గారు.గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రాంబాబు నాయక్ ,గూడూరు మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్.జిల్లా ఉప అధ్యక్షుడు మెరెడ్డి సురేందర్,శివరాత్రి. సాంబయ్య, కుంచపు.రవి, ఓర్సు.ధర్మేందర్, సాంబయ్య, సంపంగి.రాజు, ఓర్సు .పెద్ద మల్లయ్య, సూర.మహేందర్, శివరాత్రి.సురేష్,మర్రిమిట్ట సర్పంచ్ మాలోత్. బావ్ సింగ్,అనిల్,శ్రీశైలం,నాగరాజు, రవి,వెంకన్న,మెరుగు. మల్లయ్య,రాజు చుంచ బాలయ్య, శక్తి కేంద్ర అధ్యక్షులు బూతు అధ్యక్షులు తదితరులు పాల్గొనడం జరిగినది.

## సహకార సంఘం సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి. గుడిపాటి సైదులు.

**తుంగతుర్తి నియోజకవర్గం** : తుంగతుర్తి రైతు సేవా సహకార సంఘం నందు మంగళవారం రోజున సంఘ సభ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఉమ్మడి నల్లగొండ జిల్లా DCCB,DCMS డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు మాట్లాడుతూ, సంఘం యొక్క అభివృద్ధికి కృషి చేయాలని కోరినారు. రైతులకు కావాల్సిన విత్తనాలు ఎరువులు సకాలంలో అందించాలని సిబ్బందిని ఆదేశించారు. సొసైటీలో రైతులకు కావలసిన యూరియా ,డిఏపి బస్తాలు అందుబాటులో ఉన్నాయని తెలిపినారు. రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో వడ్డీ చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని కోరినారు. రైతు సేవా సహకార సంఘం యొక్క క్యాలెండర్ లను సంఘ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మోదం శ్రీలత, సీఈవో వెంకటేశ్వర్లు,పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన గోరంట్ల కాంగ్రెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు



తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై మంగళవారం జిల్లా రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ ఎ రజాక్ సమీక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరిన గోరంట్ల గ్రామ కాంగ్రెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు జటంగి గణేష్ యాదవ్ మేక శ్రీకాంత్ పాల్వాయి వెంకన్న బొంకూరి సోమయ్య పాల్వాయి లింగరాజుల కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి, బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరారు.నూతనంగా బీఆర్ఎస్ పార్టీలోకి చేరిన వారిని గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దామర్ల వెంకన్న ఎంపీటీసీ శిరంశెట్టి వెంకన్న,గ్రామ శాఖ అధ్యక్షులు బద్దం అమృత రెడ్డి గోరంట్ల సీనియర్ నాయకులు బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మైనింగ్ భూ నిర్వాసితులకు అండగా అందెల శ్రీరాములు

- బందరావిర్యాల, చిన్నరావిర్యాల రైతన్నలకు వెంటనే పరిహారం ఇవ్వాలి
- సంఘీభావం తెలిపిన శ్రీరాములు యాదవ్
- పరిహారం ఇవ్వకుంటే మైనింగ్ ను అడ్డుకుంటామని హెచ్చరిక





**ఇబ్రహీంపట్నం,** అబ్దుల్లాపూర్ మెట్ మండలంలో బండరావిర్యాల, చిన్నరావిర్యాల గ్రామాల్లో దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములను గుంజుకొని.. మైనింగ్ కు ఇచ్చి.. రైతుల పొట్ట కొడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహా జిల్లా అధికారులను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ హెచ్చరించారు. ఓ కార్యక్రమానికి హాజరై తిరుగు ప్రయాణంలో అన్నదాతలకు సంఘీభావం ప్రకటించారు.
ఈ సందర్భంగా అందెల మాట్లాడుతూ... భూనిర్వాసిత పోరాట సమితి సభ్యులు గత 150 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నా... ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి బీఆర్ఎస్ నేతలకు పట్టడం లేదని మండిపడ్డారు .
తక్షణమే ప్రభుత్వం స్పందించి వెంటనే అన్నదాతలకు పరిహారం ఇవ్వకుంటే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. 2 దశాబ్దాలుగా భూనిర్వాసితులను మోసం చేస్తున్న నాటి - నేటి నాయకులకు శాస్తి తప్పదన్నారు. ఓఆర్ఆర్ - ట్రీపుల్ ఆర్ మధ్య జరుగుతున్న భూకబ్జాలు, బీనామీల వ్యవహారం బట్ట బయలు చేస్తామని శ్రీరాములు యాదవ్ తీవ్రంగా హెచ్చరించారు. ఈకార్యక్రమంలో భూనిర్వాసితుల పోరాట సమితి సభ్యులు సహా రంగారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వెలుగు కరపత్రం ఆవిష్కరించిన రజాక్



సూర్యాపేట జిల్లా మద్దిరాల మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ తలపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రజలందరికీ వైద్యం అందుబాటులోకి తీసుకురావడానికి కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది కంటి సమస్యలు ఉన్నవారు మన వద్ద జరిగే ఉచిత కంటి శిబిరంలో వారి వారి సమస్యలను చూపించుకునే విధంగా పాల్గొని వారికి కావలసిన సదుపాయాలు మందులు కళ్లద్దాలు ఇవ్వబడుతున్నాయని చెప్పి సూర్యాపేట జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఎస్ ఎ రజాక్ ఆధ్వర్యంలో కరపత్రాన్ని రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశ్విత రెడ్డి మెడికల్ ఆఫీసర్ కంటి వెలుగు ప రమ్యనాయక్ మద్దిరాల మండల వెలుగు ఆఫీసర్ ఆర్థోమెట్రిస్ట్ రవీంద్రనాథ్ ఠాగూర్ డిఇఓ నజీరుద్దీన్ కంటి వెలుగు హెల్త్ సూపర్వైజర్ చిన్ని ఏఎన్ఎం సరస్వతి ఆశా వర్కర్లు విజయలక్ష్మి రేణుక లింగమ్మ లక్ష్మి కరోబా బిల్ కలెక్టర్ కె రాఘవ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈ-వేస్ట్ సేకరణ బృహత్కర కార్యక్రమం ప్రారంభం

లయన్స్ ఇంటర్నే షనల్ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి 13 వరక ఈ-వేస్ట్ సేకరణ బృహత్కర కార్యక్రమం చేపడుతున్నట్లు ఈ కార్యక్రమం ను ప్రారంభించిన లయన్స్ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు అన్నారు.
మన రోజు వారి జీవితం లో విడదీయారని అనుబంధం ఉన్న సెల్ ఫోన్ ల నుండి కంప్యూటర్లు, టి వి లు, ఎలక్ట్రానిక్ కుక్కర్లు లాంటి పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను ఈ వేస్ట్ గా భావిస్తామని, మన దేశం ఈ వేస్ట్ ను సృష్టిస్తున్న 3వ అతిపెద్ద దేశమని, దీనిని సరిఅయిన విధముగా సేకరించి రిసైక్లింగ్ చేసేవిధంగా లయన్స్ ఇంట్రర్నేషనల్ ఈ కార్యక్రమం తీసుకుందని గవర్నర్ తెలిపారు.
ప్రపంచ వ్యాప్తంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలు 50మిలియన్ టన్నులకు పైగా ఉంటన్నాయని, ఇతర అన్ని వ్యర్థలకంటే ఎలక్ట్రానిక్ వ్యర్థాలు వేగముగా వ్యాప్తి చెంది పర్యావరణమునకు ముప్పు వాటిల్లుతున్నదని ముఖ్య అతిధి పూర్వ మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ ప్రో. వంగాల గోపాల్ రెడ్డి అన్నారు. ప్రతి ఇంట ఎలక్ట్రానిక్ వస్తువుల వాడకం పెరుగడం, వాడిన తరువాత చెత్త రూపములో పాడవేయడం జరుగుతుందని దీనిని అరికట్టాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో లయన్స్ వరంగల్ జిల్లా ఈ-వేస్ట్ కోఆర్డినేటర్ కటంగూరు రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉపజిల్లా గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి స్వగృహం, కిషన్ పుర, హన్మకొండ. లయన్స్ భవన్, హన్మకొండ. శ్రీ రామానుజ కాన్సెప్ట్ స్కూల్, ఉనికిచర్ల, డా.బి.ఎల్. ఎన్. కేర్ హాస్పిటల్, వాసవి కాలనీ, వరంగల్. బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్, వరంగల్, లయన్స్ భవన్, తొర్రుర్. జనగామ అబాద్ లయన్స్ భవన్ నందు సేకరణ కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈ వేస్ట్ ను సేకరించి అందించిన లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ ట్రైసిటీ, హన్మకొండ ఝాన్సీ రాణి భాద్యులను అభినందించారు. ఈ కార్యక్రమములో ఉప జిల్లా గవర్నర్లు నడిపెల్లి వెంకటేశ్వర్ రావు, కుందూరు వెంకట్ రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్లు, లయన్స్ భాద్యులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమం అవగాహనతో చేపట్టాలి

# జిల్లా కలెక్టర్ శశాంక



మహబూబాబాద్ జిల్లా బయ్యారం:..రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 19వ తేదీ నుండి మొదలుకానున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని అవగాహనతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు.

మంగళవారం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి పరిశీలించారు.
ఈ సందర్భంగా కంటి వెలుగు నిర్వహణ కొరకు సిబ్బంది చేపడుతున్న పనులను అడిగి తెలుసుకున్నారు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కంటిచూపు పరిశీలన వైద్యాధికారి విధులు కంటి పరీక్షలు ఆన్లైన్ ద్వారా ట్యాబ్ లో నమోదు కళ్ళజోళ్ళ పంపిణీ వంటి పనులను స్వయంగా పరిశీలించారు.
అనంతరం పరీక్ష కేంద్రానికి వచ్చిన మహిళలతో కలెక్టర్ మాట్లాడుతూ కంటి వైద్య పరీక్షలు చేయించు కుంటే చూపు స్థిరత్వం గా వుంటుందని, లేనిపక్షంలో శాశ్వతం గా చూపు కోల్పోయే ప్రమాదముందని తెలియజెప్పారు. మొహమాటా లేకుండా డాక్టర్ ల వద్ద సమస్యలు చెప్పుకుంటే నే పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఉప వైద్యాధికారి అంబరీష్, ఎంపీడీఓ చలపతి రావు, తహశీల్దారు రమేష్, సర్పంచ్ ధనసరి కోటమ్మ, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమ్మేళనానికి హాజరైన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు



**సూర్యాపేట** : నూతన కల్ మండలం,చిననేమిల క్రాస్ రోడ్ శ్రీ రామకృష్ణ విద్యామందిర్ స్కూల్ లో 2000-01 బ్యాచ్‌కు చెందిన పదోతరగతి విద్యార్థుల సమ్మేళనం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఒకరినొకరు కలుసుకుని జ్ఞాపకలను గుర్తు చేసుకున్నారు. అనంతరం గురువులను ఘనంగా సన్మానించి పాదాభివందనం చేశారు. పూర్వ ఉపాధ్యాయులు కరస్పాండెంట్ కాపా రవి,సైలెందర్ రెడ్డి, కుందేన సుధాకర్, రాములు, హనమంత్, వాసు,శ్రీనివాస్ రెడ్డి, పూర్వ విద్యార్థులు భాస్కర్, ప్రదీప్, మధు, అనిత, మల్లేష్, శ్రీనాద్ తో పాటు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు

## చలో ఖమ్మం బహిరంగ సభకు విజయవంతం చేద్దాం..



చలో ఖమ్మం లో జరగబోయే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు అందరం తరలి వెళ్లి విజయవంతం చేద్దాం డోర్నకల్ మండలం యూత్ అధ్యక్షుడు అంగోత్ గోత్ హరీష్ నాయక్, డోర్నకల్ మండల ప్రజలు కార్యకర్తల సత్తా రాష్ట్ర మంతటా చాట్టి చెపుదాం బీఆర్ఎస్ మేము సైతం అని భరోసనిద్దాం అన్నారు

# కంటి వెలుగు అవగాహన సదస్సు



తెలంగాణ ప్రజల ఆరోగ్య దృష్ట్యా ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎంపీడీవో మధులత అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రమైన పుల్కల్ మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైద్య సిబ్బందికి అవగాహన సదస్సును స్థానిక డాక్టర్ సాయికిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందత్వ రహిత తెలంగాణ దిశగా కంటి వెలుగు కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆశ వర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు ,పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య



**టేకులపల్లి:** మండల కేంద్రానికి చెందిన మూడు తండా గ్రామం వాసి నవీన్ 20 సంవత్సరాల వయసు సోమవారం తన స్నేహితులతో కలిసి మేడారం సమ్మక్క సారక్క గద్దెల దగ్గరికి వెళ్లి మంగళవారం సాయంత్రం 4 గంటల సమయానికి ఇంటికి చేరుకొని ఇంట్లో తలుపులు వేసుకొని చీరతో ఫ్యాన్ కి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లుగా తన సోదరుడు కిటికీ దగ్గరికి వెళ్లి చూడగా ఉరి వేసుకొని గుర్తించి తన కుటుంబ సభ్యులకు తెలపగా ఇంటి తలుపులు బద్దలు కొట్టి చూడగా చికిత్స నిమిత్తం తీసుకెళుతున్నప్పుడు ఇంటి నుంచి బయటికి తీసుకుని వచ్చి మృతి చెందినట్లు గుర్తించి కుటుంబ సభ్యులు తెలిపారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# బాల్కొండ మండల కేంద్రంలో కొనసాగుతున్న వి పీ ఆర్ కప్ టోర్నమెంట్




బాల్కొండ మండల కేంద్రంలోని హై స్కూల్ గ్రౌండ్ లో గత నాలుగు రోజులుగా విపిఆర్ క్రికెట్ టోర్నమెంట్ కొనసాగుతుంది. మంగళవారం బాల్కొండ సబ్ డివిజన్ పోలీస్ వర్సెస్ తోర్లికొండ జట్టుల మధ్య మ్యాచ్ కొనసాగింది ఇందులో తొర్లికొండ జట్టు గెలుపొందారు. ఈ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా సుమన్ నిలిచాడు. ఈ బహుమతిని బాల్కొండ సర్పంచ్ బూస సునీత నరహరి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీకాంత్ యాదవ్, బాల్కొండ కోఆప్షన్ మెంబర్ సయ్యద్ ఫయాజ్ అలీ, ఉపసర్పంచ్ షేక్ వాహబ్ ,బాల్కొండ ఎస్సై కే గోపి వేల్పూర్ ఎస్సై వినయ్, నందిపేట్ ఎస్సై శ్రీకాంత్, బోదేపల్లి గ్రామ సర్పంచ్ నోముల రవి, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నట్లు నిర్వాహకులు రాకేష్, షాహీద్ ,అన్వర్ తెలిపారు.

# ఐలమ్మ చిత్రపటాన్ని దహనం చేసిన దుండగులను వేంటనే అరేస్టు చేయాలని

## - సిపిఐ పార్టీ మండల కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి

**ఎల్బీనగర్ :** ఎల్బీనగర్ మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఈదమ్మ దోబిఘాటులో ఏర్పాటు చేసుకున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ చిత్రపటాన్ని దహనం చేసిన దుండగులను వేంటనే అరేస్టు చేయాలని సిపిఐ పార్టీ హయత్ నగర్ మండల కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. మదర్ డైయిరి దగ్గర సియస్ఆర్ కాలనికి పోయే దారిలో ఉన్న ఈదమ్మ రజక సంఘం స్థలంలో జరిగిన సంఘటన కు వ్యతిరేకంగా గత ఆరు రోజులుగా దిక్ష చేస్తున్న రోజుకు సంఘం నాయకులను పరామర్శించి సంఘిబావం తెలిపిన నాయకులు ఈసందర్భంగా మాట్లాడుతూ ఏన్నొ సంవత్సరాలు ఈదమ్మ దోబిఘాట్ ను ఏర్పాటు చేసుకుని వారి జివనోపాదిని పోందుతున్నారు. సర్వే నం 207/1లో సుమారు 2 ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగింది అలాంటి భూమిని అదికారుల అండదండలతో కోట్లాది రూపాయల విలువైన భూమిని కాజేయాలని కోరారు ప్రయత్నించడంతో రాధిక సంఘం వారు అడ్డుకోవడం జరిగింది ఏలాగైనా స్థలాన్ని కాజేయాలనే ఉద్దేశంతో ఇలాంటి పిరికి పొంది చర్యలు చేయడాన్నిభారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ)గా వ్యతిరేకిస్తుంది తెలంగాణ ఉద్యమానికి స్పూర్తినిచ్చిన విరనారి ఐలమ్మ చిత్రపటాన్ని కాల్చిన దుండగులను వేంటనే అరేస్టు చేసి కఠినంగా శిక్షించాలని అలాగే ప్రజాప్రతినిధులు అధికారులు అ స్థలాన్ని వారేకే కేటాయించే విధంగా చోరీలు చూపాలని లేని యెడల సిపిఐ పార్టిగా అదికారులపై ఒత్తిడి .

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com